6. జనాభా

1. 2011 సం॥ జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభా 121 కోట్లు.
   1901 లో 23.8 కోట్లున్న దేశజనాభా 2011 నాటికి 121 కోట్లకు చేరింది.
   1921 సం॥ నుంచి దేశ జనాభా నిరంతరం పెరుగుతూనే ఉంది.
2. ప్రపంచంలో జనసంఖ్యలో చైనా తర్వాత రెండవ స్థానంలో భారత దేశం ఉంది. భౌగోళిక విస్తీర్ణంలో భారత్ ప్రపంచంలో 7వ స్థానంలో ఉంది.
3. 1991 – 2001 మధ్య కాలంలో దేశంలో నగటు జనాభా పెరుగుదలరేటు 21.34%.
4. 2001 లో భారతదేశ జనసాంద్రత చ.కి.మీ. కి 324 మంది. 2011లో 382. సగటున చదరపు కిలోమీటరు విస్తీర్ణంలో నివసించే జన సంఖ్యను 'జనసాంద్రత' అంటారు.
5. **అధిక జన సంఖ్య ఉన్న రాష్ట్రం :** ఉత్తర ప్రదేశ్ (19.9 కోట్లు)
   అత్యల్ప జనసంఖ్య ఉన్న రాష్ట్రం: సిక్కిం (6.0 కోట్లు)
   అత్యధిక జనసాంద్రత ఉన్న రాష్ట్రం : ఢిల్లీ (373) పశ్చిమ బెంగాల్ (903)
   అత్యల్ప జనసాంద్రత ఉన్న రాష్ట్రం : అరుణాచల్ ప్రదేశ్ (13 కి.మీ)
6. అంటు వ్యాధులను నియంత్రించడం వల్ల వైద్య, ఆరోగ్య వ్యవసల్ని వృద్ధి పరచడం వల్ల మరణాల రేటు గణనీయంగా తగ్గి స్వాతంత్ర్యం తర్వాత దేశజనాభా అధికంగా పెరిగింది.
7. పరిమిత జనాభా వనరు అయితే అధిక జనాభా సామాజిక భారం
8. జనాభా విస్ఫోటనం భూ వినియోగం, మృత్తికలు, నీరు, జంతు, వృక్ష సంపద వంటి వనరుల తరుగుదలకు దారితీస్తుంది. ఫలితంగా 'పర్యావరణ సమతుల్యం' దెబ్బతింటుంది.

1. **భారతదేశంలో అధిక జనాభా పెరుగుదలకు కారణాలు ఏవి? (4 మార్కులు)**
   - హరిత విప్లవం వల్ల వ్యవసాయరంగ ఆధునీకరణ జరిగి కరువుల్ని, వరదల్ని నియంత్రించుటం జరిగింది. ఫలితంగా మరణాల రేటు తగ్గి, జననాల రేటు పెరిగింది.
   - అభివృద్ధి చెందిన వైద్యవిజ్ఞానం, ఆరోగ్యకరమైన ప్రసవ పద్ధతుల వ ల్ల అంటువ్యాధులు ప్రబలకుండా నియంత్రణ జరిగి, మరణాల రేటు తగ్గింది.
   - నిరక్షరాస్యత, పుత్ర సంతానం కోసం నిరీక్షణ, మూఢ నమ్మకాలు వల్ల జననాల రేటు పెరుగుతూనే ఉంది.
   - పారిశ్రామిక, సేవా రంగాల్లో సాధించిన ప్రగతి వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయి. దీని వల్ల జనాభా పెరిగింది.

2. **జనాభా విస్ఫోటనం వల్ల కలిగే సమస్యలు ఏవి? (4 మార్కులు)**

1. జనాభా విస్ఫోటనం పరిసరాల కాలుష్యం, వనరుల దుర్లభత, సాంఘీక ఆర్థిక అభివృద్ధిపైనా, తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది.
2. అల్పజీవన ప్రమాణం, ఆహార సమస్య, శక్తి సమస్యలు, జలాభావం, ఆర్థిక సమస్యలు, వనరుల సమస్యలు, మురికివాడలు పెరగడం, నిరుద్యోగం, అధిక పేదరికం, గృహవసతుల లేమి, సాంఘీక తగువులు మొ।। సంభవిస్తాయి. అనేక సాంఘీక ఆర్థిక సమస్యలు జనాభా విస్ఫోటనం వల్ల కలుగుతాయి.
3. భూ వినియోగం, మృత్తికలు, నీరు, జంతు, వృక్ష సంపద లాంటి వనరులు తరిగి పోవటం వల్ల 'పర్యావరణ సమతూకం' దెబ్బతింటుంది.
4. పట్టణీకరణ, నగరాల సంఖ్య పెరగడం, పారిశ్రామికీకరణ, రవాణా ప్రసార వ్యవస్థల వల్ల వాతావరణ కాలుష్యం, జలకాలుష్యం, ధ్వని కాలుష్యం ఏర్పడతాయి.

బహుశైచ్ఛిక ప్రశ్నలు

1. **2001 సం।। జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో సగటు జనసాంద్రత**

ఎ) 273 బి) 422 సి) 324 డి) 200

2. **2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో సగటు జనసాంద్రత**

ఎ) 382 బి) 324 సి) 350 డి) 400

3. **1991 నాటికి భారతీయ గ్రామీణ జనాభా (మిలియన్లలో)**

ఎ) 500 బి) 700 సి) 620 డి) 629

4. **2001 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ జనసాంద్రత**

ఎ) 211 బి) 242 సి) 235 డి) 275

5. **2001 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభా (కోట్లలో)**

ఎ) 202.7 బి) 102.7 సి) 105.6 డి) 400

6. **2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభా (కోట్లలో)**

ఎ) 121 బి) 131 సి) 141 డి) 151

7. **జనాభా పరంగా ప్రపంచంలో భారతదేశ స్థానం**

ఎ) మూడవ బి) రెండవ సి) నాల్గవ డి) ఐదవ

జవాబులు

1.సి 2.డి 3. డి 4.డి 5.బి 6.ఎ 7.బి

ఖాళీలను పూరించండి

1. జనాభా దృష్ట్య ప్రపంచంలో మన దేశం ..... వ స్థానంలో ఉంది.
2. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదశ జన సంఖ్య ..... కోట్లు
3. 2001 సం।। భారతదేశ సగటు జనసాంద్రత .....
4. 2011 సం।।లో భారతదేశ జనసాంద్రత ..... మంది.
5. అత్యధిక జనాభా గల రాష్ట్రం .....
6. అత్యల్ప జనాభా గల రాష్ట్రం .....
7. అత్యధిక జనసాంద్రత గల రాష్ట్రం .....
8. అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం .....

జవాబులు

1. రెండవ 2. 121 3. 324 మంది 4. 382 మంది 5. ఉత్తరప్రదేశ్
6. సిక్కిం 7. పశ్చిమబెంగాల్ 8. అరుణాచల్ ప్రదేశ్

జతపరచండి

గ్రూప్ – ఎ

1.	చదరపు కి.మీ. కు జనాభా	( )	ఎ. ఉత్తరప్రదేశ్
2.	నగరాలు, పట్టణాల్లో జనాభా నివసించడం	( )	బి. నగరీకరణ
3.	అధిక జనాభా	( )	సి. జనసాంద్రత
4.	జనాభా సరళికి కారణాలు	( )	డి. జనన, మరణ రేట్లు
5.	అత్యధిక జనాభాఉన్న రాష్ట్రం	( )	ఇ. జనాభా విస్ఫోటనం
			ఎఫ్. ఆంధ్రప్రదేశ్

జవాబులు

1.సి 2.బి 3.ఇ 4.డి 5.ఎ

గ్రూప్ – బి

1.	శాస్త్ర, సాంకేతిక రంగాల వృద్ధి	( )	ఎ. వ్యవసాయ ఆధునీకరణ
2.	అధిక జనాభా	( )	బి. జనాభా విస్ఫోటన ఫలితం
3.	పారిశ్రామికరణ	( )	సి. ఉద్యోగావకాశాలు
4.	అల్పజీవన ప్రమాణం	( )	డి. వాతవరణ కాలుష్యం
5.	హరిత విప్లవం	( )	ఇ. సామాజిక భారం

జవాబులు

1.సి 2.ఇ 3.డి 4.బి 5.ఎ